TATA Group AllSec Technologies and Spandana Spoorthy Finance Limited organized job mela in government degree college from 10.00 AM to 05:00 PM on 18-08-2023.Sri Baba Fakrudhin , AGM, HR and Sri Asif ,HR conducted jobmela. 100 unemployed aspirants attended for jobmela. From them, 26 candidates are selected.

ఆంధ్రప్రభ

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**పత్తికొండ, ఆగస్టు 12, (ప్రభన్యూస్):** పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18 వతేదీ స్థానిక నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మాధురి తెలియజేసారు. టాటా ఆల్ సెక్ మరియు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీ ల ప్రతినిధులు ఈ జాబ్ మేళా లో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కళాశాల జేకేసి కోఆర్డినేటర్ డా. సూర్య చంద్ర తెలియజేసారు. టాటా ఆల్ సెక్ కంపెనీ వారు ఎంపిక చేసుకొనే అభ్యర్థులకు ఏదైనా డిగ్రీ విద్యార్హత అవసరం. వారు నెలకు రూ. 17000/- జీతం ఇవ్వనున్నారని, అలాగే స్పందన స్ఫూర్తి కంపెనీ ఉద్యోగానికి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా విద్యార్హత కలిగి ఉండాలి. వీరు ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు నెలకు పదహారు వేల రూపాయలు జీతం ఇవ్వనున్నట్లు తెలియజేసారు. 18 వ తేదీ ఉదయం 10 గంటల నుండి కళాశాలలో ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవు తుందని ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్ లతో నేరుగా కళాశాలకు రావచ్చునని అన్నారు.

13/08/2023 | Karnool | Page : 10
Source : https://epaper.prabhanews.com/

విశాలాంధ్ర

# 18న జాబ్ మేళా

**విశాలాంధ్ర – పత్తికొండ:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి, జేకెసి కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యచంద్ర లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా ఆల్ సెక్,స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. టాటా ఆల్ సెక్ కంపెనీ వారు ఎంపిక చేసుకునే అభ్యర్థులకు ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉండాలని, ఎంపికైన వారికి నెలకు 17 వేల రూపాయలు వేతనం ఉంటుందని, అలాగే స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ వారు ఎంపిక చేసుకునే అభ్యర్థులకు ఇంటర్, డిగ్రీ,డిప్లమో అర్హత ఉండాలని, వీరికి నెలకు 16 వేల రూపాయలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు జాబ్ మేళ ప్రక్రియ ప్రారంభమవుతుందని నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల తో హాజరు కావాలన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# 18న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

**పత్తికొండ టౌన్, ఆగస్టు 12:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 18న నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి తెలిపారు. శనివారం అమె మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటరన్నారు. జాబ్ మేళాకు హజరయ్యే నిరుద్యోగులు తమ సర్టిఫికెట్లతో రావాలని సూచించారు.



కర్నూలు జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/g32gy2

## పత్తికొండలో నేడు జాబ్ మేళా

పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు (శుక్రవారం) స్థానిక నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మాధురి తెలిపారు. టాటా ఆల్సెక్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరై నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు విద్యార్హతల సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరుకావాలన్నారు.

07:30 am,18th Aug 2023

## Announcement of Job Mela at Govt Degree College, Pattikonda
## 18/08/2023

Job Mela aims to provide an excellent platform for both students and job seekers to interact directly with various reputable companies and organizations. This event offers unique opportunity for attendees to explore their career paths. Attending companies are show below and for more details please scan below **QR** Code and contact the given Mobile Number.

| S.No | Name of the Company | Job Role | Qualification | Work Location | Salary | Gender | Age Limit | No of Vacancies |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Allsec Technologies | Technical Associate | Any B.Sc / B.Tech/ BE/ BCA/ Any Graduation (Telugu, Kannada & Basic English) | Chennai & Bangalore | Rs/- 14,452/- to Rs/- 16,900/- | Male / Female | 18 Years to 26 Years | 500 |
| 2 | Spandana Spoorthy Financial Limited | Sales / Marketing, Branch Manager | Inter, Degree, Diploma | Nandyala, Ananthapuram | Rs/- 14,000 + TA + Incentives | Only Male (Driving License Required) | 20 Years to 28 Years | 50 |

**Contact: Suryachandra - 8555984996**

4/8/23

PRINCIPAL

PRINCIPAL
GOVT DEGREE COLLEGE
PATTIKONDA-518 380
Kurnool Dist A P

శుక్రవారం ఆగస్టు 18, 2023

**పత్తికొండలో ఉద్యోగ మేళా నేడు** : పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉద్యోగ మేళా ఉంటుందని ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి తెలిపారు. పలు కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఇంటర్, డిగ్రీ ఆపైన చదువుకున్న నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని, జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు ధ్రువపత్రాలు, రెండు ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు.




సాక్షి

# పత్తికొండలో నేడు జాబ్‌మేళా

పత్తికొండటౌన్: పత్తికొండ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఈనెల 18వతేదీ శుక్రవారం స్థానిక నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి తెలిపారు. టాటా ఆల్‌సెక్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్‌మేళాకు హాజరై నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు విద్యార్హతల సర్టిఫికెట్లతో నేరుగా జాబ్‌మేళాకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు.


G.D.C P.K.D 3


GOVERNMENT DEGREE COLLEGE
MELA
GOVERNMENT DEGREE COLLEGE
PATTIKONDA
JAWAHAR KNOWLEDGE CENTER


GOVERNMENT DEGREE COLLEGE
JAWAHAR KNOWLEDGE CENTRE
GOVERNMENT DEGREE COLLEGE
PATTIKONDA
JAWAHAR KNOWLEDGE CENTER


GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JKC JAWAHAR KNOWLEDGE CENTRE
OB MELA
GOVERNMENT DEGREE COLLEGE
PATTIKONDA
JKC
KNOWLEDGE CENTER

# జాబ్ మేళా లో 26 మందికి ఉద్యోగాలు

పత్తికొండ, ఎక్స్‌ప్రెస్ న్యూస్ : పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారము రోజు జరిగిన జాబ్ మేళా లో స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ లో 20 మందికి, టాటా ఆల్ సెక్ కంపెనీ లో 6 మందికి ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.మాధురి తెలిపారు. శుక్రవారము రోజు కళాశాలలో జరిగిన జాబ్ మేళా కు దాదాపు వంద మంది యువతీ యువకులు హాజరయ్యారని వారిని ఇంటర్వ్యూ చేసిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి మల్లికార్జున 20 మందిని, టాటా ఆల్ సెక్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి బాబా ఫక్రుద్దీన్ 6 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. కంపెనీల వారిని సంప్రదించి కళాశాల లో జాబ్ మేళా ఏర్పాటు చేసి 26 మంది యువతీ యువకులు ఉద్యోగాలు పొందడం లో కీలక భూమిక పోషించిన కళాశాల జేకెసి మరియు జాబ్ మేళా కోఆర్డినేటర్ డా.సూర్యచంద్ర ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు జాబ్ మేళా కు హాజరైన అభ్యర్థులు అభినందించారు. ఈ



కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుబ్బయ్య, ఐక్యుయేసి కోఆర్డినేటర్ ఉస్మాన్ అహమ్మద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

---



ఆర్థిక సాయం అందిస్తున్న వెల్దుర్తి ఫొటోగ్రాఫర్లు

## ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత

వెల్దుర్తి : వెల్దుర్తికి చెందిన ఫొటోగ్రాఫర్ హనుమంతు ప్రమాదంలో మృతి చెందడంతో అతని కుటుంబానికి వెల్దుర్తికి చెందిన ఫొటోగ్రాఫర్లు శుక్రవారం రూ.62వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు మంజు, జిలాని, నారాయణరెడ్డి, మౌలాలి, భగవాన్, రఘురాం, చందు, రాజశేఖర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాలో 26 మంది ఎంపిక

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 26 మంది ఎంపికై ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి తెలిపారు. మేళాలో సుమారు వంద మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించారన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన వారితో ప్రిన్సిపల్ మాధురి, తదితరులు

స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీలో 26 మందికి, టాటా ఆల్ సెక్ కంపెనీకి ఆరుగురు నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని వివరించారు. ఇందుకు కృషిచేసిన కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యచంద్రను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఉస్మాన్‌అహమ్మద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సోమశేఖర్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్, టాటా ఆల్‌సెక్ కంపెనీ ప్రతినిధులు మల్లికార్జున, బాబాఫక్రుద్దీన్, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

---

## జాబ్ మేళా లో
# 26 మందికి ఉద్యోగాలు

**స్మరణ న్యూస్ పత్తికొండ..**

పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జరిగిన జాబ్ మేళా లో స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ లో 20 మందికి, టాటా ఆల్ సెక్ కంపెనీ లో 6 మందికి ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. మాధురి తెలిపారు. ఈరోజు కళాశాలలో జరిగిన జాబ్ మేళా కు దాదాపు వంద మంది యువతీ యువకులు హాజరయ్యారని వారిని ఇంటర్వ్యూ చేసిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి మల్లికార్జున 20 మందిని, టాటా ఆల్ సెక్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి బాబా ఫక్రుద్దీన్ 6 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. కంపెనీల వారిని సంప్రదించి కళాశాల లో జాబ్ మేళా ఏర్పాటు చేసి 26 మంది యువతీ యువకులు ఉద్యోగాలు పొందడం లో కీలక భూమిక పోషించిన కళాశాల జేకెసి మరియు జాబ్ మేళా కోఆర్డినేటర్ డా.సూర్యచంద్ర ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు జాబ్ మేళా కు హాజరైన అభ్యర్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుబ్బయ్య, ఐక్యుయేసి కోఆర్డినేటర్ ఉస్మాన్ అహమ్మద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.